# ఓటర్ల తుది జాబితా విడుదల

**ఖైరతాబాద్‌లో 2,89,558మంది ఓటర్లు ● అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ జాబితా**

బంజారాహిల్స్,అక్టోబర్ 4: శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం విడుదల చేసిన తుది ఓటర్ జాబితాలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,89,558గా తేలింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఓటర్ జాబితాను జీహెచ్ ఎంసీ సర్కిల్-18 కార్యాలయంలో విడుదల చేశారు. తుది ఓటర్ జాబితా ప్రకారం నియోజకవర్గంలో 1,50,892మంది పురుష ఓటర్లు కాగా, 1,38,639 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరితో పాటు 27మంది థర్డ్ జెండర్ ఓటర్లుగా నమోదయ్యారు. ఆగస్టు 21న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2,82,080 మంది ఓటర్లు ఉండగా ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాల ఏర్పాటుతో పాటు అనేక అవగాహన కార్యక్రమాల కారణంగా కొత్త ఓటర్లు దరఖాస్తులు చేసుకున్నారు.
తమకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బీఎల్‌వోలు వాటిలో అర్హులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కళాశాలలు, కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్స్‌లో పలు అవగాహన కార్యక్రమాలను ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టడంతో నియోజక వర్గంలో 7,478 మంది కొత్త ఓటర్లు జాబితాలో తమ పేర్లను చేర్చుకున్నారు. వీరితో పాటు ఇతర ప్రాంతాలనుంచి వచ్చి నివాసం ఉంటున్నవారు సైతం తమ పేర్ల నునమోదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే దాకా కొత్త ఓటర్లు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందని అధికారులు సూచించారు. ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో లాగిన్ కావచ్చని, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో కూడా తమ వివరాలను, పోలింగ్ కేంద్రాలను తెలుసుకోవచ్చని సూచించారు.



ఖైరతాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఓటర్ జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు



దత్తేశ్వర్‌రావుకు చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స తీసు కున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆపన్న హస్తం అందిస్తున్నది. సోమాజిగూడ డివిజన్ బొంగులబస్తీకి చెందిన పి. దత్తేశ్వర్ రావుకు ఎమ్మెల్యే దానం నాగేందర్ చొరవతో సీఎంఆర్ ఎఫ్ కింద రూ.1లక్ష మంజూరయ్యింది. ఈ సందర్భంగా సీఎంఆర్ ఎఫ్ చెక్కును సోమాజిగూగ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్‌కే అహమ్మద్, ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, నాయకులు వనం శ్రీని వాస్ యాదవ్, తోఫెల్ తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి ఛత్రపతి శివాజీ మహారథ యాత్ర



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసులు, హరి, మద్దిలేటి, రామాంజనేయులు తదితరులు

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం శ్రీశైలం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి ఛత్రపతి శివాజీ మహారథయాత్రను ప్రారంభిస్తున్నట్లు వాల్మీకి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎ. శ్రీనివాసులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహారథయాత్రకు సంబంధించిన బ్రోచ ర్లను కార్యక్రమ నిర్వాహకులు న్యాయవాది ఎం. హరి, మద్దిలేటి, జయరాజు, రామాంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..జోగులాంబ శక్తిపీఠం, బాసర, భద్రా చలం నుంచి హైదరాబాద్ వరకు మూడు దశల్లో ఈ యాత్ర ప్రారం భమవుతుందని తెలిపారు.

# బతుకమ్మ చీరల పంపిణీకి సిద్ధం

**సర్కిల్ 17కు 34,370, సర్కిల్ 18కు 41,107**

తెలంగాణ ఆడపడుచులకు ప్రభుత్వం అందించే అరు దైన కానుక బతుకమ్మ చీరల పంపిణీకి రంగం సిద్ధ మైంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి పండు గకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నది. ఆ నేపథ్యంలో తెలంగాణలో ప్రధాన పండుగగా ఉన్న బతుకమ్మకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని కొలువాలన్నది ప్రభుత్వ సంకల్పం కాగా, ఈ ఏడాది కూడా చీరల పంపిణీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయగా, కేటాయించిన పంపిణీ కేంద్రాలకు చీరలు చేరుకున్నాయి. ఖైరతా బాద్ సర్కిల్‌లోని 25 రేషన్ షాపులు, 18 కేంద్రా లకు 34,370, జూబ్లీహిల్స్ సర్కిల్‌లోని 24 రేషన్ షాపులు, కేంద్రాలకు 41,107 మంజూరు కాగా, లబ్ధిదారులందరికీ చీరలను పంపిణీ చేస్తామని అధికా రులు పేర్కొన్నారు. -ఖైరతాబాద్, అక్టోబర్ 4



### పంపిణీ కేంద్రాలు....

**ఖైరతాబాద్ సర్కిల్ :** ఖైరతాబాద్ డివిజన్‌లోని మహ భారత్‌నగర్, శ్రీనివాస్‌నగర్, బీఆర్అంబేద్కర్ (తు మ్మలబస్తీ), సోమాజిగూడలోని ఎంఎస్‌మక్తా ఉర్దూ మీడియం స్కూల్, అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్ (బాలాపురబస్తీ), పోచమ్మబస్తీ కమ్యూనిటీ హాల్, నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్ (ఎల్లారెడ్డిగూడ), పీజేఆర్ కమ్యూనిటీ హాల్, బీఎస్‌మక్తా లైబ్రరీ, అమీర్ పేటలోని బాల్కంపేట కమ్యూనిటీ హాల్, ప్రభుత్వ పాఠశాల (అమీర్‌పేట్), సనత్‌నగర్‌లోని ఉదయభా రతి, శివాజీనగర్, తులసీనగర్, ఆదిత్యనగర్ కమ్యూ నిటీ హాల్, స్విమ్మింగ్ పూల్ సెంట్రల్ గ్రౌండ్‌లో లబ్ధి దారులకు అందజేస్తారు.

**జూబ్లీహిల్స్ సర్కిల్ :** వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని గాంధీపురం బస్తీ, దేవరకొండ బస్తీ, ఇబ్రహీంనగర్, గురుబ్రహ్మణ నగర కమ్యూనిటీ హాల్, బంజారాహిల్స్ లోని ఉదయ్‌నగర్, ప్రేమ్‌నగర్, ఎన్‌బీటీనగర్, కమ్యూ నిటీ హాల్, శ్రీరాంనగర్ న్యాబడ్స్ స్కూల్, బోళానగర్ సఫా స్కూల్, ఉదయ్‌నగర్‌లోని శ్రీ సరస్వతి హైస్కూల్, షేక్‌పేటలోని ఇందిరాగాంధీ, బీజేఆర్‌నగర్, రాజీవ్ గాంధీ కమ్యూనిటీ హాల్, ఎంజీనగర్ ప్రభుత్వ పాఠశాల, స్పోర్ట్స్ కాంప్లెక్స్, జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసు, జూబ్లీహి ల్స్‌లోని జీవీకే టెన్నిస్ కోర్ట్, భగన్‌సింగ్‌కాలనీ, ఇందిరా నగర్, గౌతమ్‌నగర్ కమ్యూనిటీ హాల్, జవహర్‌కాలనీ ప్రభుత్వ పాఠశాల, రౌండ్‌టేబుల్ స్కూల్‌లో పంపిణీ చేస్తారు.

## 35మందికి జరిమానా

బంజారాహిల్స్,అక్టోబర్ 4: మోతాదుకు మించి మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 35మందికి జరిమానా విధించింది. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 35మంది మద్యం సేవించి పట్టుబడ్డారు. వీరిని బుధవారం నాంపల్లిలోని 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయస్థా నంలో హాజరుపర్చారు. కేసులను విచారించిన న్యాయమూర్తి నింది తులకు రూ.2100 చొప్పున జరిమానా విధించారు. వీరివద్దనుంచి జరిమానాగా రూ.73,500 వసూలు చేసినట్లు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి అదృశ్యం



బానోత్ నందిని (ఫైల్)

బంజారాహిల్స్,అక్టోబర్ 4: ఇంట్లోంచి బయటకు వెళ్లిన యువతి అనుమానా స్పద స్థితిలో అదృశ్యమైన ఘటన ఫిలిం నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని సబ్జా కాలనీకి చెందిన బానోత్ నందిని(23) సమీపం లోని జాగ్వార్ షోరూమ్‌లో హౌస్‌కీపిం గ్‌గా పనిచేస్తోంది. ఈనెల 2న సెలవు తీసుకున్న నందిని ఇంట్లోనే ఉంది. తండ్రి ఉపేందర్ మధ్యాహ్నం 3.30 ప్రాంతంలో కూరగాయలు తీసుకొచ్చేం దుకు ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. సాయంత్రం 5.30 ప్రాంతంలో ఇంటికి తిరిగివచ్చి చూడగా కూతురు నందిని కనిపించలేదు. దీంతో అన్ని ప్రాంతాల్లో వాకబు చేసినా ప్రయోజనం లేకపోవడంతో బుధ వారం ఉదయం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బడుగుల సంక్షేమంతోనే అభివృద్ధి సాధ్యం

ఖైరతాబాద్, అక్టోబర్ 4 : బడుగుల సంక్షే మంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఈఎస్ఆర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారం అవసరమని, మేమెంతో మాకంత అన్న సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఉచిత విద్య, వైద్యం, రైతు సంక్షేమం, సమాన అవకాశాలు, మహిళాభ్యుదయం, యువతకు ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి లాంటి అజెండాలతో తమ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో రఘునాథ్ మోగిలి, నందకిశోర్, లాలునాయక్, కుమార్ చౌదరి యాదవ్, పడాల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ బి. బాల తదితరులు పాల్గొన్నారు.

# స్టాండప్ కామెడీకి మంచి ఆదరణ లభిస్తోంది

**ప్రముఖ స్టాండప్ కమెడియన్ అమిత్ టాండన్**



బంజారాహిల్స్,అక్టోబర్ 4: భారతదేశంలో 15ఏళ్ల క్రితమే ప్రవేశించిన స్టాండప్ కామె డీకి ప్రస్తుతం విశేషంగా ఆదరణ లభిస్తుం డడంతో ఇది అత్యంత సీరియస్ వ్యాపా రంగా మారిందని ప్రముఖ స్టాండప్ కమె డియన్ అమిత్ టాండన్ అన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో ' కామెడీ ఈజ్ సీరియస్ బిజినెస్' అనే అంశంపై అమిత్ టాండన్ ప్రసం గించారు. అంతర్జాతీయంగా స్టాండప్ కామెడీకి విశేష ప్రాధా న్యత ఉందని, భారత్‌లో ఇప్పుడిప్పుడే స్టాండప్ కామెడీకి అద్భు తమైన ఆదరణ లభిస్తోందన్నారు. భారత్‌లో కేవలం 15ఏళ్ల వయసు కలిగిన స్టాండప్ కామెడీ రంగానికి చెందిన హాస్య కళా కారులు ప్రస్తుతం దేశవిదేశాల్లో అనేక ప్రదర్శనల్లో పాల్గొంటు న్నారని తెలిపారు. నెలకు సుమారు 10వేల నుంచి 15వేల కామెడీ షో టికెట్లు అమ్ముడవుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పుడిప్పుడే పబ్స్‌లో స్టాండప్ కామెడీ షోలు ప్రద ర్శిస్తున్నారని, అంతకుమించి సరైన వేదికలు ఇంకా సిద్ధంగా లేవ న్నారు. ఈ సందర్భంగా అమిత్ టాండన్ అందించిన స్టాండప్ కామెడీ ఫిక్కీ లేడీస్ సభ్యులను నవ్వుల్లో ముంచెత్తింది. ఈ కార్య క్రమంలో ఫిక్కీ లేడీస్ చైర్ పర్సన్ రీతూ షా పాల్గొన్నారు.

## మెట్రోపిల్లర్ల మీద పోస్టర్లు అంటించిన వారిపై కేసు

బంజారాహిల్స్, అక్టోబర్ 4: అనుమతి లేకుండా మెట్రోపిల్లర్ల మీద పోస్టర్లను అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ మెట్రోరైల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడ మెట్రోస్టే షన్ సమీపంలో పిల్లర్ నంబర్లు 1500, 1502, 1548ల మీద గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా పోస్టర్లను అంటించారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ మధురానగర్ మెట్రోస్టేషన్ కంట్రోలర్ సాయికుమార్ బుధవారం జూబ్లీహిల్స్ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోస్టర్లు అంటించిన గుర్తుతెలి యని వ్యక్తులపై కేసు నమోదు చేశారు.